క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నాయకుడికి నివాళి



ఆంజనేయులు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలం కనుమళ్ల పంచాయతీ పెద్ద కనుమళ్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కొల్లూరి ఆంజనేయులు అనారోగ్యరీత్యా గురువారం మరణించారు. ఆయన మృతదేహాన్ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్‌సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, కట్టా ఆనంద్, పెండ్యాల యానాది తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు మంత్రి ఆశీస్సులు



నూతన వధూవరులతో మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని శానంపూడి గ్రామంలో గ్రామ సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య మేనల్లుడు దార్ల ప్రవీణ్‌కుమార్, గాయత్రి వివాహానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై ఆశీర్వదించారు. పార్టీ మండల అధ్యక్షుడు, సామంతుల రవికుమార్‌రెడ్డి, దార్ల బంగారు, పద్మ, మాదాన నారాయణ, పంతగాని నరసింహారావు, ఆదిపోగు చిన్నా, మద్దసాని చిన్నా, మన్నం శేషయ్య, దార్ల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన గూడూరి ప్రభాకర్

వెలిగండ్ల: మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ లోకి చేరికలు పెరిగిపోతున్నాయి. టీడీపీ విధానాలు నచ్చక, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో చేరుతున్నారు. మొగళ్లూరుకు చెందిన పల్నాటి భాస్కర్‌రెడ్డి, గూడూరి ప్రభాకర్, పద్మాపురం గ్రామానికి చెందిన పలువురు ఎంపీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతి రెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ టి. మేరిపుష్ప ఉన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు పరామర్శ



సింగరాయకొండ-శీలంను పరామర్శిస్తున్న గంగాడ సుజాత

సింగరాయకొండ(మర్రిపూడి): వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాముకు ప్రమాదవశాత్తు మోకాలికి గాయమై చికిత్స పొందుతూ సోమరాజుపల్లిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసి గురువారం రామును ఒంగోలు కార్పొరేషన్ చైర్మన్ గంగాడ సుజాత వచ్చి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. పార్టీ ఒంగోలు నగర మహిళా అధ్యక్షురాలు పల్లా అనూరాధ పాల్గొన్నారు.

వలంటీర్లపై టీడీపీ నాయకుల అక్కసు

సింగరాయకొండ(మర్రిపూడి): గ్రామ వలంటీర్లపై మొదటి నుంచీ టీడీపీ నాయకులు ద్వేషం చూపుతూనే ఉన్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వలంటీర్లను తమ ప్రభుత్వం రాగానే తొలగిస్తామని గతంలో అనలేదా అని టీడీపీ నాయకులను ప్రశ్నించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు వలంటీర్లని తాము చెబితే.. వేగులు అని ఎల్లో మీడియాలో విష ప్రచారం చేసింది నిజం కాదా అని నిలదీశారు. ఇప్పుడు మరోమారు వలంటీర్లపై మీ అక్కసు వెళ్లగక్కి, వృద్ధులకు పింఛను కష్టాలు తెచ్చిపెట్టారని ఆక్షేపించారు.



పామూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



పామూరులో మాట్లాడుతున్న ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పక్కన డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్‌బాబు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, పీడీసీసీబీ చైర్మన్ బన్ని



చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని సత్కరిస్తున్న నేతలు

ఆశీర్వదించండి.. శభాష్ అనేలా పనిచేస్తా



ఇఫ్తార్ విందు ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ చెవిరెడ్డి, డాక్టర్ దద్దాల



ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



సీఎస్‌పురంలో ఆత్మీయ సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

- ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

సీఎస్.పురం(పామూరు): 'ఆశీర్వదించండి.. మీరు, జగనన్న శభాష్ అనేలా పనిచేస్తా, రాజకీయ పాలనా అనుభవంతో ఒంగోలు పార్లమెంట్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా' అని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. సీఎస్‌పురంలోని డీజీపేట రోడ్డులో గురువారం డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆత్మీయ సమావేశం కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భగా చెవిరెడ్డి మాట్లాడుతూ తనకు వైఎస్సార్ కుటుంబంతో 36 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. నమ్మిన వారిని, నమ్మిన ప్రాంతానికి అండగా నిలిచే సభ్యత వైఎస్సార్ ఫ్యామిలీ నుంచి నేర్చుకున్నానన్నారు. విద్యార్థి దశ నుంచే లీడర్‌గా మొదలై వైఎస్సార్ కుటుంబం అండతో, ప్రజల దీవెనలతో ఈస్థితిలో ఎమ్మెల్యే, తుడా చైర్మన్‌గా, నేడు ఎంపీ అభ్యర్థిగా ఉన్నానన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో 4 సంవత్సరాల 10 నెలల కాలంలో చంద్రగిరిలో రూ.972 కోట్లతో 5096 పనులుచేసి అభివృద్ధి బాటలో నిలిపానన్నారు. తనకు వ్యాపారాలు, పరిశ్రమలు లేవని ప్రజాసేవా తన లక్ష్యమన్నారు.

బీసీలకు పెద్ద పీట

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేసిన ఏకైక సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కనిగిరిలో తాను ఓడినా నాలో ధైర్యం నింపి మరోమారు తనకు బీఫాం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మవద్దని రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారుతారన్నారు. కందుకూరులో తాను గెలిచి వస్తానని కనిగిరి, కందుకూరు విజయోత్సవ వేడుకలు ఇక్కడే జరుపుకుందామన్నారు.

ఎమ్మెల్యే, పార్లమెంట్ డిప్యూటీ కోఆర్డినేటర్ టీజే సుధాకర్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సీఎం జగన్ కుటుంబ సభ్యునిలాంటి వాడని ఎంపీగా చెవిరెడ్డిని గెలిపించుకుని ఒంగోలు పార్లమెంట్ పరిధిలోఅభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కనిగిరి సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. జెడ్పీటీసీగా ఉన్న తనకు కనిగిరి ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించి మీ ముందుకు పంపారని ఆయన ఆదేశాలతో మీ ముందుకు వచ్చానని, ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ

చంద్రబాబు పాలన అంతా అవినీతి మయమని దోచుకోవడం, దాచుకోవడం చందాన సాగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు మోసకారి అని, నమ్మించి నట్టేట ముంచేవారిలో ప్రథముడన్నారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పలు విభాగాల నేతలు

మహబు, భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, షేక్ బుజ్జి, చింతలచెరువు సూర్యనారాయణరెడ్డి, బైరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, బొర్రాజు రమణయ్య, సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, మేకల బాలు, అంబాల చినవెంకటరెడ్డి, పెరుగు సుబ్బరామయ్య, తోట అశోక్, అంబాల శేఖర్ రెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, పులి రామిరడ్డి, పెరుగు సుబ్బరామయ్య, ఎస్.ప్రకాష్ రెడ్డి, బసివి చంద్రశేఖర్, మిరియం వెంకటేశ్వర్లు, పెరుగు సుబ్బరామయ్య, మర్రి రామయ్య, ముప్పాళ్ల వసంతరాజు, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టాల్లో, సుఖాల్లో మీతోనే ఉంటా

పామూరు: ఒంగోలు పార్లమెంట్ వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించండి, మీ కష్టాల్లో, సుఖాల్లో మీతోనే ఉంటానని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక విరువూరు రోడ్డులో గురువారం రాత్రి డాక్టర్ చెవిరెడ్డి ఆత్మీయ సమావేశం కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం పని చేసిన ప్రతి ఒక్కరి కోసం అండగా నిలుస్తానని, జగనన్న నన్ను నమ్మి, మీ మీద నమ్మకంతో మీ వద్దకు పంపాడని చెప్పారు. ఎంపీగా కాకుండా సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, వార్డు సభ్యునిగా మీతో ఉంటానన్నారు. వైఎస్సార్ పాలన, నాటి ప్రభుత్వ పథకాలపై పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ పొందానని.. ఈప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులు సాధిస్తాని చెప్పారు. చంద్రగిరిలో వైఎస్సార్ సీపీ పాలనలో రూ.972 కోట్లతో 5096 రకాల అభివృద్ధి పనులు చేశానని దీనిపై 36 పేజీల పుస్తకాన్ని రూపొందించానన్నారు. ఇలాంటి అభివృద్ధి టీడీపీ వారు ఎవరైనా చేశారాలని, దీనిపై చర్చకు సిద్ధమన్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వం, సేవాతత్పరతతో మెలిగానని చెప్పారు. వైఎస్సార్ తమ కళాశాలకు వస్తున్న తరుణంలో స్తంభాలు ఎక్కి పోస్టర్లు వేశామని వైఎస్ కుటుంబంపై అంత అభిమానం ఉందన్నారు. ప్రతి కార్యకర్త వైఎస్సార్ సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నసందర్భంలో తనపై 86 అక్రమ కేసులు పెట్టారన్నారు. అన్ని కష్టాలు అనుభవించే మీ ముందుకు వచ్చానన్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి కుటుంబానికి రూ. 1 లక్ష నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సమన్వయకర్త డాక్టర్ దద్దాల మాట్లాడుతూ తనకు కనిగిరి ఎమ్మెల్యే సీటు కేటాయించిన సీఎం జగన్ బీసీల పక్షపాతిగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే, డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ చెవిరెడ్డి, దద్దాలను రెట్టింపు మెజారిటీతో గెలిపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు మాట్లాడుతూ గతంలో ఎంపీ ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లాకు చేసింది ఏమీ లేదని.. అన్న పేరు, అన్న చేసిన పనులు చెప్పుకుని గెలుస్తూ పదవులు అనుభవిస్తూ ప్రజలను పట్టించుకోలేదన్నారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. అనంతరం డాక్టర్ చెవిరెడ్డి, డాక్టర్ దద్దాలను నాయకులు ఘనంగా సన్మానించారు. తదనంతరం దువాల్లో పాల్గొని, ఇఫ్తార్ విందును వారు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, నరాల రమణారెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, కోఆప్షన్ నాయబ్ రసూల్, షేక్.అబ్దుల్, యాటా రాఘవేంద్ర, జె.గోవిందయ్య, ఖాదర్ బాషా, మాదిరెడ్డి నారాయణ రెడ్డి, షేక్ గయాజ్, కేతు రమేష్ రెడ్డి, చల్లా సుబ్బారావు, షంషూర్, హాజీగాస్, కొత్తూరి రవి, యం.మధు, పి.సూరి, ఓగూరి ఏడుకొండలు, గుర్రం వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వరరెడ్డి, కె.రవికుమార్‌రెడ్డి, శ్రీరాం శ్రీను, ఎంపటీ నాయబ, రంగారెడ్డి, గంటా రమణయ్య, సత్యం రెడ్డి, పోలినేని శ్రీను, చెనికల శ్రీను, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు

- వేంపాడులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీ లోకి 40 కుటుంబాలు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సురేష్



మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యర్రా గోపాల్, టీడీపీ కార్యకర్తలు

పొన్నలూరు: మండలంలోని వేంపాడు గ్రామంలో టీడీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన దాసరి రవి ఆధ్వర్యంలో టీడీపీ నాయకుడు యర్రా గోపాల్‌తో పాటు 40 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకంతో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీ చేరారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో యర్రా గోపాల్, దాసరి కృష్ణయ్య, దాసరి వెంకటేశ్వర్లు, యర్రా చెంచుకృష్ణయ్య, యర్రా, వేణు, యర్రా సుధాకర్, యర్రా రామకృష్ణ, యర్రా చెంచయ్య, దాసరి సుబ్బారావు, దాసరి నరసింహం, దాసరి అశోక్, కోటా రామారావు, కోటా చెంచయ్య, గడిపూడి బ్రహ్మయ్య, గడిపూడి శ్రీను, గడిపూడి శివరామయ్య, గడిపూడి ఆదినారాయణ, గడిపూడి రంగయ్య, గడిపూడి అక్కులు, షేక్ మొగలా, షేక్ మస్తాన్, చీమలమర్రి పెదముసలయ్య, చీమలమర్రి మస్తాన్, ఉప్పటూరి వెంకటేశ్వర్లు, ముట్లూరి శ్యాంసన్, ముట్లూరి బాబురావు, ముట్లూరి ఏసోబు, ముట్లూరి వెంకటేశ్వర్లు, ముట్లూరి ఓసూరయ్య, పూరిమిట్ల సనత్‌కుమార్, నల్లిపోగు పేతురు, నల్లిపోగు కోటేష్, నల్లిపోగు జీవరత్నం, నల్లిపోగు పవన్‌కల్యాణ్, నల్లిపోగు యాకోబు, మద్దిరాల రాములు, మద్దిరాలు రమేష్, చెరుకూరి ప్రభాకర్, మద్దిరాల సుబ్బారావుతో పాటు వారి కుటుంబ సభ్యులు 110 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, దాసరి రవి, యర్రా కొండయ్య, చిమిలి వెంకయ్య, మద్దిరాల హరిబాబు, ముట్లూరి మోజస్, మద్దిరాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి, హనుమంతునిపాడులో చెవిరెడ్డి ఆత్మీయ సమావేశం నేడు

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి పట్టణ, మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ గురువారం రాత్రి తెలిపారు. స్థానిక పామూరు రోడ్డులోని వెన్నెల అపార్ట్ మెంట్ ఎదురుగా గల స్థలంలో సమావేశం జరుగుతుందన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ టీజే సుధాకర్‌బాబు, ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణ రెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డితో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. శుక్రవారం 8వ వార్డులో (పాత నాల్గోవార్డు) ఇఫ్తార్ విందు జరుగుతుందన్నారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రంలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌తో కార్యకర్తలకు ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఓల్డ్ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న స్థలంలో జరుగుతుందన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే బుర్రాను కలిసిన దద్దాల



ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గురువారం కనిగిరి ఎమ్మెల్యే, పార్టీ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్‌ను స్థానిక వైఎస్సార్ భవన్‌లో కలిశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. తొలుత దద్దాల నారాయణ యాదవ్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు పుష్ప గుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, మాజీ ఎంపీటీసీ జిలాని, చింతం శ్రీనివాసుల యాదవ్, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, తమ్మినేని సుజాత, పెన్నా ఏడుకొండలు, కటికల వెంకటరత్నం, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మీరావలి, దేవకి రాజీవ్, నక్కా రామకృష్ణా, గ్యాస్ సందాని, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, స్థానిక నాయకులున్నారు.

రైత్వారీ కుంటలకు ప్రాధాన్యత

టంగుటూరు: పొలాల్లో రైత్వారీ కుంటలకు ప్రాధాన్యత కల్పించాలని డ్వామా పీడీ అర్జునరావు సూచించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయ ఆవరణంలో ఒంగోలు క్లస్టర్ ఏపీడీ వెంకటస్వామి అధ్యక్షతన టంగుటూరు, సింగరాయకొండ, జరుగుమల్లి, కొండపి, చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగలుప్పలపాడు, కొత్తపట్నం, ఒంగోలు మండలాలకు చెందిన ఉపాధి హామీ సిబ్బందికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యంపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. రైత్వారీ కుంటలు, ట్రెంచులు, రైతుల పొలాల్లో పండ్ల తోటలు పెంపకం, పొలం గట్ల మీద మొక్కలు నాటటం, ప్రభుత్వ స్థలంలో మొక్కలు నాటటం మొదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో పనులు చేయించాలన్నారు. అలాగే రూ.272 కూలిని ప్రభుత్వం రూ.300కు పెంచిన విషయాన్ని తెలిపి కూలీల సంఖ్య పెంచాలన్నారు. పని ప్రదేశంలో ఏఫ్‌ఏ, మేట్లు కూలీలకు నీడ, ప్రథమ చికిత్స సామగ్రి, మంచి నీరు అందుబాటులో ఉంచాలన్నారు. టంగుటూరు ఏపీఓ సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే జగనన్నే సీఎం కావాలి



ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి

- దద్దాల మంజు భార్గవి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి, దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 3, 5 వార్డుల్లో కౌన్సిలర్లు పెన్నా నాగమ్మ, ఎర్రబల్లి దేవరాజ్, నక్కా ఉమాదేవి, నక్కా రామకృష్ణా, పెన్నా ఏడుకొండలు ఆధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ. 1 లక్ష నుంచి రూ. 20 లక్షల వరకు లబ్ధి చేకూరినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, వాసవీ సత్రసముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జిలానీ, చింతం శ్రీను, రామనబోయిన శ్రీను, స్థానిక నాయకులు చీయాద్రి శ్రీను, చదలవాడ బాలగురయ్య, ఆంధ్ర వేణు, ఎర్రబల్లి మాలకొండయ్య, కరేటు సాయి, పెన్నా కొండలరావు, కాసుల కోటేశ్వర్లు, కనమర్ల సురేష్, కనమర్ల బాలకృష్ణారెడ్డి, ఎస్‌కే మీరావలి, పగడాల నాగేష్, డబ్బు కొట్టు రవి, కనమర్ల కృష్ణారెడ్డి, గోగుల కోటేశ్వరరావు, సైకం రామకృష్ణా, పెన్నా శ్రీనాథ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పల్నాటి పద్మ, పండ్ల ఖాదర్, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీరాం సతీష్, అబ్రహం లింకన్, పఠాన్ ఖాదర్ ఖాన్, బొట్టు శ్రీను, ప్యారీజాన్, నాగూర్‌బీ, భారతీ,షకీలా, రహిమాన్, నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు అనుగుణంగా గ్రేడింగ్



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: పొగాకు రైతులు అందరూ మార్కెట్‌కు అనుగుణంగా గ్రేడింగ్ చేసి బేళ్ల వేలానికి తీసుకురావాలని నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వేలం కేంద్రానికి గురువారం ఎం. నిడమానూరు క్లస్టర్ గ్రామాల రైతులు 1070 బేళ్లు తీసుకురాగా 919 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.232, కనిష్ఠ ధర రూ.220, సరాసరి ధర రూ.228.59 పలికింది.

కొండపి(మర్రిపూడి): కొండపి వేలం కేంద్రంలో గురువారం పొగాకు గరిష్ట ధర రూ.235 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. జరుగుమల్లి మండలంలోని అక్కచెరువుపాలెం, పైడిపాడు, కొండపి మండలానికి చెందిన గోగినేనివారిపాలెం రైతులు 987 పొగాకు బేళ్లు తీసుకురాగా 861 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 126 బేళ్లను తిరస్కరించారు. ఈ సీజన్ ఇప్పటి వరకు నిర్వహించిన వేలంలో గురువారం అత్యధిక ధర రైతులకు దక్కిందన్నారు.